# Sarva Siksha Abiyan

# Inclusive Education - SPSR Nellore District

## "21 Categories (Types) of the Rights of Persons with Disability (PWD) Act 2016"

1. **Blindness (అంధత్వము) :-**

జనవరి 4 – "అంధుల దినోత్సవము" బ్రెయిలీ లిపి 6 చుక్కలు

1) ఒక చోట నుండి మరొక చోటికి వెళ్ళడానికి ఉపయోగించే సాధనాన్ని "కేన్"(Cane) అంటారు.

2) సాధారణ వ్యక్తి యొక్క దృష్టి సామర్థ్యము – 6/6

→ 3/60 10/200 (స్నెలన్) తక్కువగా వుంటే లేదా దృష్టి క్షేత్రం పరిమితి $10^0$ కన్నా తక్కువ కోణంలో వుంటుంది.

→ "అంధ బాలికలకు" వెంకటగిరి కెజిబివిలో చేర్చుకొనుటకు అవకాశము కలదు.

→ అంధులకు 100% వుంటే అన్ని అవకాశాలు పొందగలరు.

→ అంధులకు పరిక్షల సమయంలో "స్క్రైబర్" ను ఇచ్చు అవకాశము కలదు.

→ టేప్ రికార్డర్‌లో వినుట ద్వారా నేర్చుకోగలుగుతారు.

2. **Low Vision (పాక్షిక అంధత్వము) :-**

1) దృష్టి సామర్థ్యము 6/18 నుండి మొదలవుతుంది.

2) హ్రస్వదృష్టి (Short Sight) 6/18 మించకుండా 20/60 కంటే తక్కువ.

3) దీర్ఘ దృష్టి (Long Sight) 3/60 వరకు / 10/200 వరకు వుండటం. దృష్టి క్షేత్ర పరిమితి $40^0$ కన్నా తక్కువ లేదా $10^0$ వరకు కోణంతో వుండటం.

4) రెప్పవాలు (Ptosis)

5) పుట్టుకతో వచ్చు శుక్లము (Congental Catract)

6) నీటి కాసులు (Glacome)

7) మెల్లకన్ను (Squint)

→ Board కు దగ్గరగా కూర్చోపెట్టుకొనుట

→ పెద్ద & ఉబ్బెత్తు అక్షరాలు గల బోధనోపకరణాలు వుపయోగించుట

→ రంగురంగుల బోధనోపకరణాలు ఉపయోగించుట

→ తేలిక పాటి శస్త్ర చికిత్సల ద్వారా

→ కళ్ళజోళ్ళు ఉపయోగించుట ద్వారా

3. **Leprosy - Cured Persons** (కుష్టు వ్యాధి నివారణగ్రస్తులు) :-

1) వ్యాధి నివారణ అయినప్పటికి వీరు కొన్ని సమస్యలతో దివ్యాంగులుగా గుర్తించబడుతున్నారు.
2) వీరు అవయవ లోపంతో పాటుగా స్పర్శ జ్ఞానం కోల్పోతారు.
3) కంటి చూపును కోల్పోవడం జరుగుతుంది.
4) పెద్ద చిన్న కండర సమస్యలతో పాటుగా ఒక చోట నుండి ఒక చోటికి వెళ్లుటలో శరీర అవయవ లోపాలను కలిగివుంటారు.
5) సాధారణ జీవితాన్ని కోల్పోతారు. అందువలన ఇతరులపై ఆధారపడతారు.
6) కుష్టు వ్యాధిని త్వరగా గుర్తించి Treatment ను తీసుకొనుట ద్వారా పూర్తిగా నివారించవచ్చు.

4. **Hearing Impairment** (బధిరత్వం; వినికిడి లోపం) :-

సెప్టెంబరు 28 "ప్రపంచ బధిరుల దినోత్సవము"

1) పుట్టిన 3 నెలలోపు గుర్తించవచ్చు.
2) 70dB వినికిడి సామర్థ్యం లోపం వున్నట్లయితే వారిని "బధిరులు" అంటారు.
3) పుటుకతో వినికిడి లోపం కలిగివున్నట్లయితే వారికి మాట్లాడంలో (Speech) కూడా లోపం వుంటుంది.
   → (Hearing aids) వివిధ రకాలైన వినికిడి యంత్రాలు ఉపయోగించుట.
   → కాంక్లియర్ శస్త్ర చికిత్స ద్వారా (6 సంవత్సరాల లోపు)
   → మొదటి వరుసలో కూర్చోబెట్టడం
   → ముఖ కవళికలు, పెదవుల కదలికలలో స్పష్టతతో బోధన
   → Speech Theraphy

5. **Locomotor - disability** (చలన కండర వైకల్యం) ాx :-

1) IQ Normal (ప్రజ్ఞా లబ్ధి)

6. **Dwarfism** (మరుగుజ్జు) :-

→ జన్యు సంబంధపరమైన లోపం
→ Adult height 4 feet 10 inches (147 cm./less)
→ IQ Normal / MR వుండొచ్చు.

1) పొట్టిగా వుంటారు.
2) పిట్యూటరీ గ్రంథి లోపం.
3) పెళుసైన ఎముకలు కలిగివుంటారు.
4) శరీరంలోని పొడవైన ఎముకలు వంపు తిరిగివుండటం లేదా అసలు పెరగకపోవడం.
5) ఇది ఎముకలకు సంబంధించిన రుగ్మత.
MCకి అర్హులు

7. **Intellectual disability** (బుద్ధి మాంద్యత/మానసిక వికలాంగత్వం) :- (మేధో వైకల్యం)

→ గ్రహణసంబంధ లోపాలు  అధికంగా వుంటాయి.
→ అర్ధం చేసుకోవడంలో; అభ్యసించడంలో, నిర్ణయాలలో, పరిష్కరించడంలో లోపాలు కలిగివుంటారు.
→ ముఖ్యంగా వయసుకు తగిన విధంగా సర్దుబాటు ప్రవర్తనలలో లోపాలు కలిగివుంటారు.
→ ప్రజ్ఞా లబ్ధి తక్కువ / అతి తక్కువ వుంటుంది.
→ 0-18 లోపు కలగవచ్చు.
→ దీనిని నిరంతర శిక్షణ ద్వారానే సరిదిద్దవచ్చు.
→ మందుల ద్వారా, వివాహాలు చేయడం ద్వారా నయం చేయలేము.
MCకి అర్హులు

8. **Mental Illness** (మానసిక రుగ్మత) :-

→ 18 సంవత్సరాల పైన వారికి కలుగుతుంది.
→ దీనిని మందులతో నయం చేయవచ్చు.
→ IQ Normal
→ వీరికి భావోద్వేగాలు, జ్ఞాపకశక్తి దెబ్బతింటాయి.
→ తలకు దెబ్బతగలడం, మానసిక ఒత్తిడి, సూపర్ స్టన్స్ వలన మానసిక రుగ్మత కలగవచ్చు.
→ న్యూరోట్రాన్స్ మీటర్స్ Inbalanced.
→ వీరికి Rehabilitation కౌన్సిలింగ్ అవసరము.

9. **ASD (Autisum Spectrum Disorder) 'అంతర్ముఖులు'**

ఏప్రిల్ 2 "ప్రపంచ ఆటిజం దినోత్సవం"

- → ముఖ్య కారణం భావోద్వేగాలు దెబ్బతినటం.
- → వీరిలో 75% బుద్ధి మాంద్యత కలిగివుంటారు.
- → అవసరమైతే తప్ప (తల్లి, తండ్రి ఇతరులతో) వ్యక్తులతో సంబంధాన్ని కలిగివుంటారు.
- → ప్రాణం లేని వస్తువులతో సంబంధాన్ని (Communication) పెంచుకుంటారు.
- → ప్రవర్తనా సమస్యలు అధికంగా వుంటాయి.
- → వీరికి అభ్యసన, మాట్లాడుట, ప్రవర్తనలో సమస్యలు కలిగివుంటారు.
- → వీరిని చూడగానే గుర్తించలేము.
- → పేరుకు ప్రతిస్పందించరు.
- → నవ్వడం, ఏడ్పడంలో తేడా (సందర్భానికి తగినవిధంగా) తెలియదు.
- → చిత్ర పటాలు ద్వారా వీరికి బోధించాలి.
- → Parents Association ఏర్పాటు చేసారు.

10. **Cerebral Palsy :- (మస్తిష్క పక్షవాతం)**

- → చలన సంబంధమైన సమస్యలు కలిగివుంటారు.
- → దెబ్బ తిన్న శరీర భాగాలను బట్టి వీరిని 5 రకాలుగా గుర్తించారు.
- → IQ Normal / abnormal
- → కండర క్షీణత వుంటుంది.
- → శస్త్ర చికిత్సల ద్వారా వైకల్య శాతాన్ని తగ్గించవచ్చు.
- → ఉపకరణాలు ఉపయోగించుట ద్వారా సామర్థ్యాన్ని పెంపొందించవచ్చు.
- → వీరిలో ఒకటి కంటే ఎక్కువ లోపాలను గుర్తించవచ్చు.

MC కు అర్హులు

11. **Muscular dystrophy :-**

- → జన్యుసంబంధము / వంశపారంపర్యం
- → కండరాల క్షీణతతో పాటు, కండరవాపు కలిగివుంటారు.
- → మెడ నుండి కాళ్ళ వరకు చలనాన్ని కోల్పవడం జరుగుతుంది.
- → వీరి జీవిత కాలం అతి తక్కువగా వుంటుంది.
- → 18–22 వయసులో శ్వాసకోశ, గుండె వ్యాధులు వస్తాయి.
- → తరచుగా పడిపోతూ వుండటం ద్వారా గుర్తించవచ్చు.

MC కు అర్హులు

12. **Chronic Neurological disabilitis** (దీర్ఘ కాలిక నరాల వ్యాధి) :-

→ తలలో గడ్డలు, మూర్ఛ, బ్రెయిన్ స్ట్రోక్ మొదలైన వాటి వలన ఇది సంభవిస్తుంది.

→ బ్రెయిన్‌కు వెన్నెముక మధ్య వున్నటువంటి నరాలలో వచ్చు సమస్యల వలన వస్తుంది.

→ వ్యాధి యొక్క తీవ్రతను బట్టి MC కు అర్హులు.

13. **Specific Learning Disability** (నేర్పడంలో నిర్ధిష్ట వైకల్యం) :-

1) Dyslexia – చదవటంలో (పఠనం) సమస్య Sensory Organs సరిగా పనిచేయకపోవడం వలన ఈ సమస్య ఏర్పడుతుంది.

ఉదా: మ – య; M - W

b - d ; p - q

కానుక – కనుకా

ఇసుక, కలర్స్, మ్యూజిక్, చిత్రపటాల థెరపి ద్వారా సరిచేయవచ్చు.

2) Dysgraphia – రాయడంలో సమస్యలు

ఉదా: ర–ఠ, ష–ఫ; ఝ–ఘ

on - no

Shapes ద్వారా వీరికి సులభంగా నేర్పించవచ్చు.

3) Dyscalculia – గణితంలో సమస్యలు

|||| – 4

||||| – 5

0 నుండి అంకెలు నేర్పాలి.

చుక్కలు కలపడం ద్వారా

4) Dyspraxia – గ్రహించడంలో సమస్యలు

ఏదైనా పూర్తి విషయాన్ని చెప్పినప్పుడు అసలు విషయాన్ని గ్రహించలేరు.

5) ADHD – Attention Deficit Hyper Active disorder. “ ఏకాగ్రత లోపం ”

- ఒకే చోట స్థిరంగా కూర్చోలేరు. తిరుగుతూ వుంటారు.
- ఇతరులకు ఇబ్బంది కలుగజేస్తూ వుంటారు.
- వీరిలో నాయకత్వ లక్షణాలు వుంటాయి.

14. **Multiple Sclerosis** :– మెదడు వెన్నుపామును పాడుచేసే ఓ నాడీ మండలవాపు వ్యాధి.

→ జన్యు సంబంధమైన

→ గర్భవతిగా వున్నపుడు మత్తుపదార్థాలు వుపయోగించడం

→ Sugar, గుండె సంబంధ వ్యాధులు, Strokes (Heart, brain) వలన

→ పరిసరాలలో (Environment Virus) వుండే వైరస్, బాక్టీరియా

→ వ్యక్తి యొక్క జీవన మరియు ఆహారపు అలవాట్ల వలన కూడా రావచ్చు.

**Simtoms (లక్షణాలు) :–**

→ వంపులు తిరిగిన అవయవాలు,

→ ఒణుకు

→ కండరాలు గట్టితనం

→ చూపు సమస్యలు

→ బరువును ఎత్తలేరు.

→ వీపు, కాళ్ళలో (Joints) Pain వుంటుంది.

→ రుచి తెలియదు.

→ మానసిక ఒత్తిడి (depression)

→ వాపు, Speech దెబ్బతినడం

→ తినడంలో, త్రాగడంలో సమస్యలు వుంటాయి.

15. **Speech and Language Disability :-** (భాషణం మరియు భాషలో సమస్యలు)
Stuttring, Cluttring, Tongue tie, Cleft palet, cleft lip.
abnormal speech organs, HI, MR, MD, CP, ASD.

16. **Thalassemia :-** అనువంశికంగా సంక్రమించే రక్త దోషం

ఎర్రరక్తకణాలలో హిమోగ్లోబిన్ పరిమాణం తగ్గడం లేదా పూర్తిగా లేకపోవడం.

లక్షణాలు :– రక్తహీనత (అనీమియా)

చర్మం, గోర్లు, కళ్ళు, తెలుపురంగులో వుంటాయి.

ఎముకలు నొప్పులు, త్వరగా విరిగిపోవడం

ఎముకల సమస్యలు,

ఆలస్యమైన పెరుగుదల అభివృద్ధి,

త్వరగా అలసిపోతారు.

Treatment :- రక్త మార్పిడి ద్వారా

మందులు, ఆహారాల ద్వారా

మూలక కణ చికిత్స ద్వారా కొంత వరకు ఉపశమనం, నయం చేయవచ్చు.

17. **Hemophilia :-**

→ తల్లి నుండి మగ సంతానానికి సంక్రమించే వ్యాధి. పురుషులపై ప్రభావం చూపే అనువంశిక వ్యాధి.

→ రక్తం అవసరానికి గడ్డకట్టగల సాధారణ సామర్థ్యం మందగించడం / లోపించడం.

→ చిన్న పిల్లలలో ప్రాణాంతక రక్తస్రావంగా పరిణమించడం.

→ తరచుగా గాయాలు కాకుండా జాగ్రత్త వహించాలి.

18. **Sickle Cell Disease :-**

రక్త హీనత వ్యాధి

హిమోలైటిక్ disorder

దీర్ఘకాలిక రక్తహీనత, కీళ్ళనొప్పులు, శరీరంలోని వివిధ కణజాలాలు, అవయవాలు దెబ్బతినడం వలన కలిగే రుగ్మత ఈ వ్యాధి లక్షణం.

19. **Multiple Disabilities (MD)** :- **బహుళ వైకల్యం**

→ ఒకటి కంటే ఎక్కువ వైకల్యాలు ఒకే వ్యక్తిలో వుండటం.

→ బధిర అంధత్వం వుంటుంది.

→ వీరు తీవ్ర, అతి తీవ్ర సమస్యలు కలిగి వుంటారు.

→ MC కు అర్హులు.

20. **Acid Attack Victims :-** యాసిడ్ బాధిత వ్యక్తులు

→ హింసాయుత దాడిలో లేదా ఇతర రసాయనాలు పోవడం ద్వారా రూప వికృతి పొందిన వ్యక్తులు.

→ MC కు అర్హులు.

21. **Parkinson's Disease :-** నరాల వ్యవస్థకు సంబంధించి క్రమంగా పెరుగుతూ వుండే వ్యాధి.

→ లోపమిన్ అనే పదార్థం తగ్గడం.

→ కండరాలు బిగుసుకుపోవడం.

→ కదలికలు నిదానించి, నియంత్రణ లేకపోవడం.

**లక్షణాలు :-**

→ మధ్య వయస్కులలో, వృద్ధులలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది.

→ ఒణుకు వుంటుంది.

→ మెదడులో నరాల వ్యవస్థకు సంకేతాలు పంపగల ప్రాతిపదిక క్షీణించి లోపాన్ని కలిగిస్తుంది.

→ కండరాలలోని కదలికలు బొటనవ్రేలులో ప్రారంభమై నాలుక నుండి పాదాల వరకు వుంటుంది.

→ మెడ, మొండెము, కాళ్ళు చేతులు వంగి వుంటాయి.

→ కుర్చీలో కూర్చున్నపుడు తొందరగా లేవలేరు.

→ ఒకే సమయంలో రెండు కదలికలు వుండవు.

→ హావభావాలు కనపడవు.

→ depression, నిద్ర లేమి ఉంటుంది.

→ మ్రింగడం కష్టం, ఆయాసం ఎక్కువగా ఉంటుంది.

→ చొంగ కారడం, బరువు కోల్పోవడం.

→ మతిమరుపు.

→ కండరాలు నియంత్రణ లేకపోవడం.

→ ఒంగి నడవడం (గూని)

పై వన్నింటిని వీరిలో గుర్తించవచ్చు.

# డిసెంబర్ 3 తేది ప్రపంచ దివ్యాంగుల దినోత్సవము

## భారత ప్రభుత్వం ఆమోదించిన 2016 పి.డబ్ల్యు.డి. యాక్ట్ – ముఖ్యాంశాలు
## ఐక్యరాజ్యసమితి వికలాంగుల హక్కుల ఒడంబడిక

1. **ఆర్టికల్ – 5 :** జీవించే హక్కును అందరితో సమానంగా అనుభవించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలి.

2. **ఆర్టికల్ – 10 :** వికలత్వం కారణంగా అన్ని రకాల వివక్షలను ప్రభుత్వాలు నిషేధించాలి.

3. **ఆర్టికల్ – 13 :** అందరితో సమానంగా మెరుగైన న్యాయాన్ని పొందేందుకు ప్రభుత్వాలు వికలాంగులకు గ్యారంటీ ఇవ్వాలి.

4. **ఆర్టికల్ – 27 :** **పనిహక్కు :–** పని చేసే చోట స్వేచ్ఛ, తగిన వసతులు, గౌరవం, రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వానిదే.

5. **ఆర్టికల్ – 29 :** ఇతరులతో సమానంగా వికలాంగులు, రాజకీయ హక్కులు పొందేందుకు ప్రభుత్వాలు గ్యారెంటీ ఇవ్వాలి.
దేశప్రజలతో సంబంధం వున్న; స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల కార్యక్రమాలు నిర్వహణలో పాల్గొనేలా ప్రభుత్వం ప్రోత్సహించాలి.

6. **ఆర్టికల్ – 36 :** సాంస్కృతిక జీవనం ఆటలు, మానసిక ఉల్లాసం, విశ్రాంతి తదితర అంశాలలో అన్ని స్థాయిల్లో ప్రభుత్వం గుర్తించి తగు విధంగా ప్రోత్సహించాలి.

# 2016 వికలాంగ హక్కుల చట్టము ముఖ్యాంశాలు

| | | | |
|---|---|---|---|
| **1.** | సెక్షన్ **7/4** | **:** | ABCD ప్రకారం, వికలాంగులపై హింస, వేధింపులు, దోపిడి ఇతర అఘాయిత్యాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకునే బాధ్యతల నుండి పోలీస్ అధికారి తప్పించుకొనే అవకాశం లేదు. |
| **2.** | సెక్షన్ **20/5** | **:** | కుటుంబ సభ్యులకు దూరంగా వుంటున్న వికలాంగులకు న్యాయం హక్కుల కోసం ప్రభుత్వం అధిక మద్ధతునివ్వాలి. |
| **3.** | సెక్షన్ **29/1** | **:** | సైగల భాషలో అనువాదంతో సబ్‌టైటిల్స్‌తో టి.వి.కార్యక్రమాలు రూపొందించి బధిరులు పాల్గొనేటట్టు చేయాలి. |
| **4.** | సెక్షన్ **32/1.2** | **:** | ప్రభుత్వ నిధులు పొందే ఉన్నత విద్యాసంస్థలలో 5% సీట్లు 5 సంవత్సరాలు వయో సడలింపు కల్పించాలి. |
| **5.** | సెక్షన్ **35** | **:** | ప్రైవేట్ సంస్థలో 5% ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం ప్రోత్సహించాలి. |
| **6.** | సెక్షన్ **24/1** | **:** | ప్రభుత్వం ద్వారా ఇతరులకు సంబంధించిన పథకాలు, కార్యక్రమాల కంటే వీరికి అదనంగా 25% సహాయం చేయాలి. |
| **7.** | సెక్షన్ **37** | **:** | ప్రభుత్వ పథకాలన్నింటిలో 5% రిజర్వేషన్ కల్పిస్తూ దివ్యాంగ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి. |
| **8.** | సెక్షన్ **84** | **:** | రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో వీరి హక్కుల రక్షణకు ప్రత్యేక కోర్టు, ప్రత్యేక న్యాయవాదిని నియమించాలి. |
| **9.** | సెక్షన్ **89** | **:** | ఈ చట్టం ఆదేశాలు నిబంధనలు ఉల్లంఘిస్తే 5 లక్షల జరిమానా. |
| **10.** | సెక్షన్ **91** | **:** | వికలాంగ ప్రయోజనాలకు మోసం కలిగిస్తే 2 సం॥రాలు జైలుశిక్ష 2 లక్షలు జరిమానా లేదా రెండింటిని విధిస్తారు. |
| **11.** | సెక్షన్ **92** | **:** | వీరికి ఎటువంటి (అవమానం, భయం, లైంగిక దాడి, గాయపరచిన, వారి పరికరాలు ధ్వంసం చేసినా) 5-6 సం॥రాలు జైలు శిక్ష వుంటుంది. |
| **12.** | సెక్షన్ **93** | **:** | చట్టానికి సంబంధించి డాక్యుమెంట్లు, స్టేట్‌మెంట్స్, పుస్తకాలు, ఖాతాలు & ఇతర సమాచారాన్ని ఇవ్వకపోతే సంబంధీకులకు 25 వేలు జరిమానా; రెండవసారి అయితే రోజుకు 1000 అదనపు జరిమానా విధించబడుతుంది. |

# ఆర్టికల్ 14 అందరూ సమానమే

దేశం అభివృద్ధి చెందాలంటే పౌరులందరి యొక్క భాగస్వామ్యము అవసరం.

1) ఎస్.సి.,ఎస్.టి.,బి.సి.లకు ఎలా రిజర్వేషన్ కల్పించారో వీరికి కల్పించాలి.

2) వైకల్యం కారణంగా వారిని వెనకపెడితే దేశం కూడా అభివృద్ధి చెందదు.

3) రిజిర్వేషన్ 3% నుంచి 4% శాతానికి పెంచాలి.

4) 100 ఉద్యోగాలలో 6, 31, 50 స్థానాలలో వైకల్యం కలిగిన వారికి కల్పించాలని ఉద్దేశ్యం.

5) క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వాలి.

6) మిగిలిన పిల్లలతో సమానంగా విద్యను పొందటానికి అవకాశాలు కల్పించాలి. అందుకుగాను
HI-Hearing aid, - VI - స్రైబర్, బ్రెయిలీ Books ఇవ్వాలి.

**<u>ఈ చట్టంలోని లోపాలు :-</u>**

1) చట్ట సభలలో వీరికి స్థానం కల్పించలేదు.

2) 21 వికలాంగులను గుర్తించటం ద్వారా కొన్ని రకాల వికలాంగులకు అన్యాయం జరిగింది.

3) ఈ బిల్లు 2014లో రూపొందించబడి 16.12.2016 తేదీన ఆమోదించబడింది.

4) ప్రతి వ్యక్తికి ఏదో ఒక సామర్థ్యం వుంటుంది. దానిని వెలికి తీయడంలో వెనకబడి వుండడం.